**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27.08.2018.**

# ధౌర్జన్యం కేసులో ముగ్గురు నిందితులకు జరిమానా విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.395/2015 సెక్షన్ 448, 427, రెడ్‌విత్ 34 ఐ.పి.సి**కేసులో ముగ్గురు నిందితులైన వించిపేటకు చెందిన బెజవాడ చెందు (26, బొప్పూరి రవికిరణ్ (27) మరియు నట్లూరి పవన్‌కుమార్ (31)లకు ది.27.08.2018న ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున ముగ్గురు నిందితులకు ఒకొక్కరికి రూ.1500/-ల జరిమానా విధించడం జరిగింది.

విచారణలో... పైన పేర్కొన్న ముగ్గురు నిందితులు కలసి కుటుంబ కలహాల నేపథ్యంలో ది.28.10.15న టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి నందు వించిపేట అంబేద్కర్ బొమ్మ వద్ద నివాసం ఉంటున్న చేబ్రోలు ఫైజీ (22) అనే మహిళ ఇంటి తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించి కిటికీ అద్దాలు పగులగొట్టడం ధౌర్జన్యానికి పాల్పడగా, జరుగుతున్న సంఘటన గమనించి చుట్టు ప్రక్కల నివాసితులు అక్కడికి చేరుకునే సరికి ముగ్గురు నిందితులు అక్కడి నుండి పారిపోవడం జరిగింది.

ఈ క్రమంలో బాధితురాలు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా పైన పేర్కొన్న నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నేరం రుజువుకావడంతో ఏపిపి కుమారి వై.సత్యవేణి గారి వాదనల మేరకు, ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.భూపాల్ రెడ్డి గారు ది.27.08.2018న ముగ్గురు నిందితులపై రూ.1500/-ల జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---